తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి | పెద్దపల్లి | జగిత్యాల

శనివారం 23. 03. 2024 | పేజీలు : 08

Follow :




## వక్ఫ్ బోర్డు ఆస్తులపై కోఆప్షన్ కన్ను

### విచారణ చేపడతామని వెనుకాడుతున్న తహశీల్దార్

**బిచ్కుంద మార్చి (జనంసాక్షి)**

మండలంలోని శాంతాపూర్, వాజిద్నగర్, హజ్గుల్ గ్రామాలలో మండల మైనారిటీ కోఆప్షన్ వక్ఫ్ బోర్డు భూములపై కన్ను పడింది. కోట్ల రూపాయల విలువైన భూములను స్వాధీనం చేసుకొవాలని పన్నాగం పన్నాడు. ఈ విషయమై గతంలో జనంసాక్షి సదరు తహశీల్దార్ ను సంప్రదించగా త్వరలో సర్వే చేస్తామని పేర్కొన్నారు. కానీ రోజులు వారాలు గడుస్తున్నా విచారణ చేపట్టకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. తాలూకా లేదా మండల భూమి, దానిపై వసూలు చేయవలసిన పన్నులు ద్వారా సంక్రమించే ఆదాయాన్ని పర్వేక్షించే నిర్వహణాధికారిని తహసీల్దార్ అంటారు. బిచ్కుంద మండలంలో వక్ఫ్ బోర్డు ఆస్తులకు రక్షణ కల్పించాలని మండల మైనారిటీ ప్రజలు కోరుతున్నా, మండల తహశీల్దార్ విచారణ చేపడతామని వెనుకడుగు వేస్తున్నారు. రాజకీయ ఒత్తిడా లేకా కోఆప్షన్ బెదిరింపులకో తహశీల్దార్ మాత్రం మౌనం వహిస్తున్నారు. జిల్లా అధికారులు రంగంలోకి దిగి, త్వరలో విచారణ చేపట్టాలని అక్రమంగా ఆక్రమించిన వక్ఫ్ బోర్డు ఆస్తులకు రక్షణ కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిత్వంపై

## కాంగ్రెస్ పార్టీ పునరాలోచన చేయాలి

### మాదిగలను విస్మరిస్తే తిరుగుబాటు చేస్తాం

### దళిత ఐక్య వేదిక నాయకుల హెచ్చరిక



పెద్దపల్లి,మార్చి 22(జనంసాక్షి) :

పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థిత్వంపై అధిష్టానం పునరాలోచన చేయాలని దళిత ఐక్య వేదిక పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జి మామిడిపల్లి బాపయ్య, మాదిగ శక్తి వ్యవస్థాపకులు, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్నీ, నాయకులు కోటగిరి పాపయ్య డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో 80 లక్షలు, పెద్దపల్లి పార్లమెంట్ పరిదిలో 3 లక్షల మంది మాదిగలున్నారని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎస్సీ రిజర్వు స్థానంలో ధనికులు, వ్యాపారులు వెంకట స్వామి కుటుంభానికి టికెట్లు ఇవ్వడం సరికాదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలు కాంగ్రెస్ కు అండగా నిలిచి గెలుపులో కీలక పాత్ర పోషించిన మాదిగలను విస్మరిస్తే తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ అధిష్టానం వంశీ అభ్యర్థిని మార్చి మాదిగలకు టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాదిగలకు టికెట్ ఇవ్వకుంటే త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. తామంతా మాదిగ అభ్యర్థిని స్వతంత్రంగా పెద్దపల్లి పార్లమెంట్ బరిలో నిలుపుతామని ప్రజలంతా ఆశీర్విదించాలని కోరారు. సమావేశంలో కల్లెపల్లి రవి, తాళ్లపల్లి అంజయ్య, కుమ్మరి శ్రీశైలం, మోదుంపల్లి సందీప్, సందీప్, రాజేందర్, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సమృద్ధిగా త్రాగునీటి సరఫరా జరిగేలా పటిష్ఠ కార్యాచరణ

2లో



## సీఎం రేవంత్ ను కలిసిన వివేక్

### వంశీకి టికెట్ కేటాయింపుపై కృతజ్ఞతలు

**పెద్దపల్లి,మార్చి 22(జనంసాక్షి) :**

పెద్దపల్లి ఎస్సీ రిజర్వుడు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణకు టికెట్ కేటాయించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి చెన్నూర్, బెల్లంపల్లి ఎమ్మెల్యేలు వివేక్, వినోద్, వంశీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, సీనియర్ నాయకులు వునుకొండ శ్రీధర్ పటేల్, తదితరులు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి

**మంథని, (జనంసాక్షి) :**

కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా తన పేరు ఖరారైన సందర్భంగా తన తండ్రి చెన్నూర్ శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి తో కలిసి కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గ డ్డం వంశీ కృష్ణ హైదరాబాద్ లో మంత్రి శ్రీధర్ బాబుని శుక్రవారం కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు.



# నిబంధనల మేరకు ఎన్నికలు

### గతం కంటే పోలింగ్ శాతం పెరిగేలా ప్రణాళికబద్ధంగా చర్యలు

### ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన మేర సదుపాయాల కల్పన

### ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు పాటిస్తూ నగదు, మద్యం, అభరణాల జప్తు ప్రక్రియ

### లోక్ సభ సాధారణ ఎన్నికల నేపథ్యంలో పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ సమీక్ష



**పెద్దపల్లి,మార్చి 22(జనంసాక్షి) :**

నిబంధనల ప్రకారం పక్కాగా పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించాలని, దానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి పార్లమెంటరీ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్, జగిత్యాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్, మంచిర్యాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాహుల్, పెద్దపల్లి అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీలతో కలిసి లోక్ సభ ఎన్నికల నిర్వహణపై ఏ.ఆర్.ఓ లతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిదిలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు రూపొందించుకున్న ప్రణాళికను ఈ సందర్భంగా ఏ.ఆర్.ఓ లు తెలియజేశారు. పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, పోలింగ్ శాతం పెరిగేలా ఓటర్ అవగాహన కార్యక్రమాలను ప్రత్యేక కార్యాచరణతో చేపట్టాలని అధికారులకు సూచించారు. మంచిర్యాల, రామగుండం వంటి అర్బన్ ప్రాంతాలలో ఓటరు నమోదు పెరిగేలా ప్రత్యేక కార్యక్రమలు అమలు చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మేర సదుపాయాలు కల్పించాలని, పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రోడ్లు , పోలింగ్ కేంద్రాలకు త్రాగునీటి సౌకర్యం మొదలగు పనులు

మిగతా 2లో..

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు..!

### మంథని సీఐ ఎన్ వెంకటేశ్వర్లు



**రామగిరి(జనంసాక్షి):** సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని మంథని సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా రామగిరి రామగిరి పోలీస్ స్టేషన్లో ఎస్సై కే సందీప్ కుమార్ తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత దూషణలకు దిగడం వార్నింగ్ ఇవ్వడం అంతర్గత వివరాల గురించి అనవసర పోస్టులు కామెంట్స్ పెట్టవద్దని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు రెచ్చగొట్టే పోస్టులు పెట్టిన వారి పైన పోలీసులు నిరంతరం గమనిస్తూ ఉంటారని అలాంటి వారిపై చట్ట ప్రకారం కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు .అదేవిధంగా యువత గంజాయి మత్తులో నేరాలు చేస్తూ జీవితం నాశనం చేసుకోవద్దని సూచించారు గంజాయి రవాణా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు చెప్పాలన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా ప్రజలు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు గ్రామాల్లో శాంతిభద్రతలు విఘుతం కల్పించి అల్లర్లు సృష్టించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.



## తాగునీటిపై అవగాహన

**జనంసాక్షి:** జ్యోతినగర్‌లో సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమంలో నీటి ప్రతిజ్ఞ చేసి మహిళలకు నీటి విలువలను తెలియజేస్తూ భారతదేశంలో ఏర్పడుతున్న నీటి కోరుతను తెలియపరచి నీటిని వృధా చేయకుండా కాపాడుకునే విధంగా రూఫ్ వాటర్ సేవింగ్ ఇంకుడు గుంతల యొక్క విలువలను తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూగర్భజల శాఖ అధికారినీ శైల శ్రీ మల్లిక హైడ్రాలజిస్ట్ సుజాత పాల్గొన్నారు. సహాయ వెల్ఫేర్ అధ్యక్షులు రాజ్ కమల్ మాట్లాడుతూ నీటి ఎద్దడి తట్టుకునే విధంగా భూగర్భ జలాలను కాపాడాలని మహిళలకు సూచించారు. శాంతి కోసం నీరు అనే తిమ్ లో ప్రపంచ నీటి దినోత్సవన్ని నిర్వహించడం జరిగింది.భూగర్భ జల శాఖ అధికారి శైల శ్రీ మల్లిక మాట్లాడుతూ ఇంటిని కాపాడేది, ఇంటిలో ఎక్కువగా నీటిని వాడేది మహిళలే కాబట్టి వారికి ఈ కార్యక్రమాన్ని ఎంతో ఉపయోగపడతుందన్నారు. ఆదరణ సేవా సమితి అధ్యక్షురాలు కర్రే పావని రవి మాట్లాడుతూ బెంగళూరులో వస్తున్నటువంటి నీటి కొరతను అందరికీ తెలిసే విధంగా తెలియజేసి మన తెలంగాణపై అటువంటి పరిస్థితి రావద్దు అంటే కనీసం ఇప్పటినుండి అయినా నీటిని వృధా చేయకుండా వచ్చే ప్రతి వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ఆప్తమిత్ర ఎన్జీవో కనకరాజు సహకరించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో శాతవాహన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ప్రకాష్ రావు భూగర్భ జల రక్షకులు చిందం శ్రీనివాస్ ,భూగర్భ జల శాఖ ఫౌజియ హుమ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణం పనులు

**శంకరపట్నం మార్చి 22(జనంసాక్షి):**కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం మొలంగూరు గ్రామంలో ఆరవ వార్డులో సీసీ రోడ్డు పనులను పూర్తి చేసినట్లు ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేరెళ్ల సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ మొలం గూర్ గ్రామపంచా యతీ పరిధిలోని




6 వ వార్డులో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ ప్రత్యేక చొరవ తీసు కొని ఈజీఎస్ నిధుల నుండి 6 లక్షల రూపాయల నిధులను విడుదల చేశాడని ఎమ్మెల్యే సహాయ సహకారాలతో కాలనీవాసులకు సీసీ రోడ్డు నిర్మాణం చేయడం జరిగిం దని నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే సత్యనా రా యణకు కాలనీవాసుల తరఫున గ్రామస్తులు తరఫున సంతోష్ కుమార్, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## వైద్యుల డాక్టర్ నిర్లక్ష్యంతో బాలుడి మృతి

**ఆర్మూర్(జనంసాక్షి):**పట్టణంలోని మహాలక్ష్మి కాలనీలో గల పిల్లల ఆసుపత్రిలో వైద్యుడు ఆనంద్ లేకపోవడంతో ఏడాది వయసు గల నీలం వికాస్ అనే చిన్నారి బాలుడు మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామానికి చెందిన నీలం మహేందర్ గంగా లు బ్రతుకుతెరువు కోసం తాంబూర వాయిస్తూ గ్రామాలలో తిరిగి జీవనోపాధి పొందుతారు. వీరికి ఏడాది వయసు గల నీలం వికాస్ అనే కుమారుడు ఉన్నాడు. శుక్రవారం ఉదయం పదిన్నర గంటలకు వికాస్ కు ఫిట్స్ రావడంతో ఆర్మూర్ పట్టణం మహాలక్ష్మి కాలనీలోని ఆనంద్ పిల్లల ఆసుపత్రిలో చేర్పించారు. ఆస్పత్రిలో డిపాజిట్ చెల్లించి మందులు కొనుగోలు చేసి సిబ్బందికి ఇచ్చారు. పరిస్థితి విషమంగా ఉన్నందున మొదట జిల్లా కేంద్రానికి తీసుకెళ్లాలని చెప్పిన వైద్యుడు ఆ తర్వాత తానే వైద్యం చేస్తానని చెప్పడంతో బాలుడి తల్లిదండ్రులు ఆసుపత్రిలోనే ఉంచారు. ఫిట్స్ వచ్చిన బాలుడు వికాస్ కు గదిలో మంచి చికిత్స అందించారు. మధ్యాహ్నం వేళ మరో ఆసుపత్రిలో డెలివరీ అయిన కేసు విషయంలో పిల్లల డాక్టర్ ఆనంద్ ఇతర ఆసుపత్రికి వెళ్ళాడు. వైద్యుడు లేని సమయంలో






చిన్నారి బాలుడు వికాస్ స్కూల్ తిరిగి ఫిట్స్ రావడంతో తల్లిదండ్రులు ఆందోళన చెంది ఆసుపత్రి సిబ్బంది కోసం కేకలు వేసిన రాలేదన్నారు. వైద్యుని సూచన మేరకు ఆస్పత్రి సిబ్బంది బాలుడికి ఇంజక్షన్ ఇవ్వగానే మృతి చెందినట్లు బోరున వినిపిస్తూ చెప్పారు. ఫిట్స్ వచ్చిన బాలుడికి చికిత్స అందించలేని పరిస్థితి ఉన్నట్లయితే తాము నిజామాబాద్ కు వెళ్లడానికి అంబులెన్స్ ను తీసుకొచ్చిన తర్వాత వైద్యుడు తానే చికిత్స చేస్తానని చెప్పడం తోనే తాము తీసుకొచ్చిన అంబులెన్స్ ను పంపించడం జరిగిందన్నారు. బాలుడిని ఆసుపత్రిలో చేర్పించుకొని వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో సరైన చికిత్స అందకపోవడంతోనే చిన్నారి బాలుడు మృతి చెందాడని బాలుడి తల్లిదండ్రు లు కుటుంబ సభ్యులు అన్నారు. ఎస్సై అశోక్ ఆసుపత్రి వద్దకు చేరుకొని అవాంఛనీయ సంఘటన జరగకుండా చూశారు. బాలుడి కుటుంబ సభ్యులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా: ఆది శ్రీనివాస్

**ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపిన సంఘ సభ్యులు**

వేములవాడ (జనంసాక్షి):వేములవాడ పట్టణంలోని బద్ది పోచమ్మ విధి ముదిరాజ్ సంఘ సభ్యులు శుక్రవారం చెక్కపల్లి రోడ్డులో గల పెద్దమ్మ దేవాలయం ఆవరణలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ప్రభుత్వ విప్ పెద్దమ్మతల్లిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా అందుకు సహకరించిన ప్రభుత్వ విప్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రభుత్వ విప్ మాట్లాడుతూ నన్ను ఆహ్వానించి నాకు ఆత్మీయంగా సన్మానం చేసిన బద్ది పోచమ్మ వీధి ముదిరాజ్ సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మొన్నటి ఎన్నికల్లో నా గెలుపులో భాగస్వామ్యం అయినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం ముదిరాజులకు చేసింది ఏమీ లేదన్నారు.. మొన్నటి



ఎన్నికల్లో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు..తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ముదిరాజులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారని అన్నారు.. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల పేద ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు..తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఒక చారిత్రాత్మక నిర్ణయంగా కులగణన చేపట్టడంతో పాటు 16 కులాల కార్పొరేషన్ ఏర్పాటు చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి దక్కిందన్నారు..పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామన్నారు..


## ఏకలవ్య కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు హర్షనీయం

**ఎన్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు నిమ్మశెట్టి రాజు**

**వేములవాడ (జనంసాక్షి):**రాష్ట్రకాంగ్రెస్ ప్రభుత్వం ఏకలవ్య కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమనిరాజన్న సిరిసిల్ల జిల్లా ఎన్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు నిమ్మశెట్టి రాజు అన్నారు. శుక్రవారం వేములవాడలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎరుకలను అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు.ఏకలవ్య కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్‌ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, వేములవాడ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అలాగే మంత్రివర్గానికి నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్



రాజన్న సిరిసిల్ల జిల్లా తరువున కృతజ్ఞతలు తెలిపారు. ఎరుకల జాతి అభివృద్ధికి కొన్ని సంవత్సరాలుగా అహర్నిశలు కృషిచేస్తున్న విద్యావేత్త, మృదుస్వభావి, సేవాతత్పరుడు అయిన ఎన్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వాల్యా యి ఉషాకిరణ్ ను ఏకలవ్య ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ నియమించి ఎరుకల జాతి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఎన్ టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మానుపాటి పరశురాం, మానుపాటి రవి, కూతాటి బాలయ్య, శేఖర్, చారి, కిషన్ తదితరులు పాల్గొన్నారు



## ఉమ్మడి మండలాల యాదవ సంఘం అధ్యక్షుడు కాంగ్రెస్‌లో చేరిక

**ఎల్లారెడ్డిపేట(జనంసాక్షి):**ఎల్లారెడ్డిపేట ఉమ్మడి మండల యాదవ సంఘం అధ్యక్షులు, బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మెండే శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీని వదిలి శుక్రవారం సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి ఆధ్యర్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మెండే శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు పథకాలు బాగున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. పేద ప్రజల కోసం కాంగ్రెస్ సాంక్షెమ పథకాలను ప్రవేశపెట్టి ఆదుకోవడం మన రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు. రానున్న పార్లమెంటు అభ్యర్థిగా అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిని గెలిపించుకునేందుకు తమ సామాజిక వర్గం నుండి కృషి చేస్తానని స్పష్టం చేశారు. తన నియామకానికి సహకరించిన ఎల్లారెడ్డిపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏటీఎం దొంగతనాలపై సైబర్ క్రైమ్ నివారణపై బ్యాంక్ అధికారులతో సమావేశం



**పెద్దపల్లి,మార్చి 22(జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఏటీఎం దొంగతనాలు, సైబర్ క్రైమ్స్ నివారణపై చర్చించారు.ఈ సందర్భంగా ఏసీపీ గజ్జి కృష్ణ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనరేట్, పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిలో ఏటీఎం దొంగతనాలు, సైబర్ క్రైమ్స్, ఏటీఎం చీటింగ్ జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై పెద్దపల్లిలో బ్యాంకర్ల సమావేశం ఏర్పాటుచేసి,చ ర్చించారు.ప్రజలు ఎంతో కష్టపడి సంపాదించి, దాచుకున్న సొమ్మును ఎక్కడో ఉన్న దొంగలు సెల్ ఫోన్ ద్వారా ఏటీఎంల నుండి దోచుకుంటున్నారని తెలిపా రు. దొంగతనాలను అరికట్టేందుకు మేథోమధనం నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా బ్యాంకర్లు గొప్ప సూచనలు, సలహాలు ఇచ్చారని తెలిపారు. ఎలాంటి ఏర్పాట్లు చేస్తే దొంగతనాలు నివారించవచ్చు, అనే విషయంలో చర్చించి, ఆత్మ పరిశీలన చేసుకోవడం జరిగిందన్నారు. తాను స్వయంగా ఏటీఎంలను సందర్శిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై లక్ష్మణ్ రావు,బి. మల్లేశం,బ్యాంక్ అధికారులు, కే వి ఎస్ మూర్తి,చేగొండ వెంకటేశం, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వక్తిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**పెద్దపల్లి,మార్చి 22(జనంసాక్షి) :**

పెద్దపల్లి మండలం అందుగులపల్లికి చెందిన రైల్వే ఉద్యోగి దొమ్మటి సదిపై దాడి చేసిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, మాదిగ ఐక్య వేదిక నాయకులు కోటగిరి పాపయ్య డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న దాడులను అధికారులు అరికట్టాలని కోరారు. సది జరిగిన దాడిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. సదిపై దాడి చేసిన సారయ్య అతని అనుచరులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని కోరారు.



## శాతవాహన యూనివర్సిటీ స్థాయి పోటీలో గాయత్రి విద్యార్థులు

**పెద్దపల్లి,మార్చి 22(జనంసాక్షి) :** శాతవాహన యూనివర్సిటీ కామర్స్ మరియు బిజినెస్ మేనేజ్మెంట్ బిల్డింగ్ ఆవరణలో 21/ 03/ 2024 గురువారం రోజున నిర్వహించిన యూనివర్సిటీ స్థాయి మేనేజ్మెంట్ మీట్ శాతవాహన ఆరోహణ 2024 లో (బిబిఎ ) విద్యార్థులు పాల్గొన్నారు. దీనిలో (బిబిఎ) సెకండ్ సెమ్ విద్యార్థులు పి. అంజలి జి .కావ్య ఎం. రవిత్రేనీ, పి. మౌనిక , జే.రోహిత ఆడ్ మేకింగ్ లో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ గాయత్రి కళాశాలలో చదివే విద్యార్థులకు విద్యతోపాటు అన్ని రంగాలలో ప్రావీణ్యం కల్పిస్తున్నామని తెలియజేస్తూ గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.అదే విదంగా కళాశాల ప్రిన్సిపల్ జే .రవీందర్ మరియు లెక్చరర్స్ విద్యార్థులను అభినందించడం జరిగింది.



## సుల్తానాబాద్ లో ఘనంగా శాలివాహన జయంతి వేడుకలు




**సుల్తానాబాద్,మార్చి 22(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మండల కేంద్రంలో శాలివాహన జయంతి కార్యక్రమాన్ని పట్టణ కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వంర్యంలో శుక్రవారం ఘనం గా నిర్వహించారు .శాలివాహన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు టి.కె. శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు వాడు,కుమ్మర కులస్తుడు శాలివాహనుడు భారతదేశాన్ని పరిపాలించాడని అన్నారు, శాలివాహనుడు శకం భారత దేశంలో కొనసాగుతున్నదని అన్నారు. ప్రస్తుతం తెలుగు క్యాలెండర్ ప్రకారం శాలివాహన శకం కొనసాగుతున్నదని టీ. కే శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నల్లవెల్లి ప్రభాకర్ పట్టణ ప్రధాన కార్యదర్శి టి.కె. రమేష్,పట్టణ కుమ్మర సంఘం నాయకులు టి.కె సత్యనారాయణ, నాంపల్లి రవీందర్, విజ్జగిరి తిరుపతి, టీ.కే సతీష్, విజ్జగిరి సంజీవ్, టి.కే .వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## హరితహారాన్ని పెంపొందించేందుకు కృషి

### మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు



**సుల్తానాబాద్,మార్చి 22(జనంసాక్షి) :** రానున్న వర్షాకాలంలో హరితహారం పకడ్బందీగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. శుక్రవారం హరితహారం కార్యక్రమం కోసం స్థానిక మార్కండేయ కాలనీ సమీపం లోని నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ హరితహారం ద్వారా సకాలంలో వర్షాలు కురుస్తాయని మొక్కలు మానవ జీవనావళికి ఆక్సిజన్ అందిస్తాయని మొక్కల ద్వారా పచ్చటి వాతావరణం ఏర్పడి కాలనీలు పచ్చదనంతో శోభిలుతాయన్నారు.అనంతరం పెరుగుతున్న మొక్కలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ,కౌన్సిలర్లు కూకట్ల గోపి,చింతల సునీత రాజు ,దున్నపోతుల రాజయ్య ,నిషాద్ రఫీక్ ,నర్సరీ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నగరి గారి ప్రీతంకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్సీ సెల్

### జిల్లా అధ్యక్షులు న్యాత రిశ్యాంసుందర్



**సుల్తానాబాద్,మార్చి 22(జనంసాక్షి) :**ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్గా నూతనంగా నియా మకం అయిన నగారి గారి ప్రీతం శుక్రవారం తన చాంబర్లో పదవి బాధ్యతలను చేపట్టగా ఎస్సీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్ నగరి గారి ప్రీతం ను మర్యా దపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా న్యాతరి శ్యాంసుందర్ మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్గా పదవి బాధ్యతలు చేపట్టిన నగారి గారి ప్రీతం పదవి కాలంలో అభివృద్ధి పథంలోకి వెళ్తోందని వ్యక్తం చేశారు.

## ఆరవ వార్డు సైడ్ డ్రైనేజ్ నిర్మా ణానికి కృషి చేస్తా

### కాంగ్రెస్ నేత గాజుల రాజమల్లు



**సుల్తానాబాద్,మార్చి 22(జనంసాక్షి) :** గత కొంతకాలంగా అపరిస్కృతంగా ఉన్న సైడ్ డ్రైనేజ్ కాలువ నిర్మాణానికి కృషి చేస్తానని కాంగ్రెస్ నాయకులు గాజుల రాజమల్లు స్పష్టం చేశారు. శుక్రవారం ఆరో వార్డులో నీటి నిలువలను పరిశీలించి తగు చర్యలు చేపటా ్టమన్నారు.గత కొంతకాలంగా కాలువలో నీటి నిలువలతో ఉండడం వలన దోమలు తయారై ఆరో వార్డు ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు దృష్టికి తీసుకుపోవడంతో ఆరో వార్డు ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగుచేపట్టుతానని గాజుల రాజమల్లు పేర్కొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ

**సుల్తానాబాద్,మార్చి 22(జనంసాక్షి) :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించడంతో శుక్రవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును గడ్డం వంశీకృష్ణ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. తన విజయానికి కృషి చేయాలని గడ్డం వంశీకృష్ణ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి కోరారు.

## గర్భిణీ మహిళలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి,మార్చి 22(జనంసాక్షి) :** మహిళలు ప్రెగ్నెన్సీ సమయంలో తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మంచి పౌష్టికాహారం తీసుకుంటూ చురుగ్గా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక శ్రీమంతం, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మనం ఆరోగ్యంగా ఉంటూ మంచి ఆహారం తీసుకుంటే మన బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారనే అంశాన్ని మహిళలు గుర్తించుకోవాలని కలెక్టర్ అన్నారు.మహిళలు ప్రెగ్నెన్సీ సమయంలోఆనందంగా ఉండాలని, పౌష్టికాహారం తీసుకోవాలని , పాలు, పండ్లు, పప్పు ధాన్యాలు, గుడ్డు వంటి పోషక విలువలు గల ఆహారం సమృద్ధిగా తీసుకోవాలని అన్నారు. ప్రెగ్నెన్సీ సమయంలో మహిళలు చురుగ్గా ఉండాలని ప్రతి రోజు కొంత దూరం నడిచే అలవాటు చేసుకోవాలని, మనసు ప్రశాంతంగా ఉంచుకోవాలని, డాక్టర్లు,ఆశా కార్యకర్తలు సూచించే వ్యాయామాలు తప్పనిసరిగా చేయాలని కలెక్టర్ కోరారు.మనం ఆరోగ్యవంతంగా ఉంటూ డాక్టర్లు సూచించే వ్యాయామాలు చేస్తే మనకు ప్రసవం సాధారణంగా సులభంగా పూర్తవుతుందని, మన ఇంట్లో పెద్దమ్మలకు, అమ్మలకు సాధారణ ప్రసవం జరిగిందని, సాధారణ ప్రసవాల వల్ల అనేక లాభాలు ఉంటాయని, సాధారణ ప్రసవాలతో మహిళలు త్వరగా కోలుకుంటారని , బిడ్డల ఆరోగ్యానికి సాధారణ ప్రసవాలు మేలు చేస్తాయని, సిజేరియన్ ఆపరేషన్ల జోలికి వెళ్ళవద్దని కలెక్టర్ తెలిపారు.దేశానికి భవిష్యతైన పిల్లలను గర్భిణి మహిళలు మోస్తున్నారని, మీ ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ మహిళలకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎక్కువ మందికి ఆడపిల్లలు పుట్టాలని తను ఆకాంక్షిస్తున్నానని, మన ఇంట్లో పిల్లలను మగ, ఆడ భేదం లేకుండా సమానంగా చూస్తూ పెంచాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ చేతుల మీదుగా కార్యక్రమానికి విచ్చేసిన గర్భిణీ మహిళలకు శ్రీమంతం, పసిపిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసనం నిర్వహించారు.అనంతరం పోషణ్ పక్వాడ పక్షం సందర్భంగా అంగన్వాడీ సిబ్బందిచే చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాల స్టాల్ ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ పి.కృపా బాయి, సి.డి.పి.ఓ. కవిత, అంగన్వాడీకార్యకర్తలు, సంబంధితపాల్గొన్నారు.

## ఓసిపి - 2 ఉపరితల గని భారీ నుంచి రాజాపూర్ గ్రామాన్ని రక్షించండి

### మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం సమర్పించిన రాజాపూర్




**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా ఆర్జీ త్రీ పరిధిలోని ఓసిపి - 2 విస్తరణలో భాగంగా సింగరేణి భూసేకరణ నిలువరించి రాజాపూర్ గ్రామాన్ని కాపాడాలని రాజాపూర్ గ్రామ రైతులు, ప్రజలు ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకి వినతి పత్రం సమర్పించారు. ఇప్పటికే తమ గ్రామం ఓసిపి - 2 ఉపరితల గని లో నిర్వహించే బ్లాస్టింగుల మూలాన గ్రామంలోకి తీవ్రమైన దుమ్ము ధూళి రావడంతో గ్రామ ప్రజలు తీవ్రమైన అనారోగ్యానికి గురవుతున్నారని, అలాగే సంస్థ లో ఉపయోగించే భారీ వాహనాల శబ్దాలతో గ్రామ ప్రజలు నిద్రలేని రాత్రులు గడపాల్సిన దుస్థితి నెలకొని ఉందన్నారు. ఇదిలా ఉంటే మరోవైపు 708 భూమికి సంబంధించిన అవార్డు రద్దు కావడంతో రైతులకు పూర్తి స్థాయిలో పట్టాపాసు బుక్కులు అందక ముందే సింగరేణి సంస్థ 88.20 ఎకరాల భూసేకరణ కై నోటిఫికేషన్ జారీ చేసిందని గ్రామ రైతాంగం, ప్రజలు తీవ్రంగా వ్యతిరేఖిస్తున్నారన్నారు. ఇప్పటికే ఉపరితల గని ప్రభావం తో గ్రామం గాలి,నీరు, శబ్ద కాలుష్యాలతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మరో మారు భూసేకరణ జరిగితే గ్రామం వల్లకాడుగా మారే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఒకవేళ ప్రజాప్రయోజనాల రిత్యా భూసేకరణ అనివార్యమయితే మా యొక్క విలువైన భూములతో పాటుగా గ్రామంలోని గృహాలను సైతం పూర్తి స్థాయిలో సేకరించి తమ గ్రామ ప్రజలకు పునరావాసం కల్పించాలని మంత్రి శ్రీధర్ బాబుకి గ్రామ ప్రజలు తెలియజేసారు. గ్రామ సమస్యలను ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి తెలుసుకున్న మంత్రి శ్రీధర్ బాబు గ్రామ ప్రజలకు, రైతాంగానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. సింగరేణి అధికారులతో చర్చించి తగినరీతిలో న్యాయం చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ గ్రామ రైతులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పెద్దపల్లి బ్రాంచ్ ఏజెంట్ గూడెపు

### తిరుపతి చేతుల మీదుగా చెక్కు అందజేత




**సుల్తానాబాద్,మార్చి 22(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మండల్ మంచరామి గ్రామానికి చెందిన భూత్కూరి. శ్రీనివాస్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు లో 3,000,00 పాలసీ సంవత్సరానికి 21,803 రూపాయలను 2 సంవత్సరాలు కట్టి అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది.అతనికి శ్రీరామ్ లైఫ్ లో పాలసీ ఉండడం ద్వారా నామినీ ఐనా సుమలత భవిష్యత్తు లో కట్టవలసిన కిస్తీలను పూర్తిగా మాఫీ చేస్తూ 4,12,500 రూపాయలను డైరెక్ట్ గా నామినీ అకౌంట్ లో జమ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో కంపెనీ ఏజీఎం సురేష్ ,సతీష్ ,పెద్దపల్లి బ్రాంచ్ మేనేజర్ వెంకట్ రాజాం ,జమ్మికుంట మేనేజర్ సతీష్ ,డివో ఏజెంట్ తో పాటు గ్రామ ప్రజలు ప్రతినిధులు,బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్స్ పాల్గొన్నారు.

# దూప దీప నైవేద్య అర్చక సంఘం ఎన్నికలు



**జనం సాక్షి కామారెడ్డి మార్చ్ 22**ధూప దీప నైవేద్య ఎన్నికలు రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాద్ బ్రాహ్మణ పరిషత్ లో నిర్వహించారు. అధ్యక్షులుగా వాసు దేవరావు శర్మ, ప్రధాన కార్యదర్శి గా అన్నవజ్జల ప్రసాద శర్మ ఎన్నిక కావడం జరిగింది. కామారెడ్డి జిల్లా అధ్యక్షులు అంజనప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ పూజారి, శీర్లవంచ కృష్ణమాచార్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో డి డి ఎన్ (దూప దీప నైవేద్య) కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణమాచార్యులు మేము ఇద్దరం కామారెడ్డి జిల్లా నుండి రాష్ట్ర కార్యవర్గంలో సభ్యులుగా ఎన్నికయినందుకు సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో ధూప దీప అర్చక పూజారులు సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుక రావాలన్నారు. సమస్యలు ఉంటే రాష్ట్ర సంఘంలో చర్చించి పరిష్కరించే విధంగా సమస్యలు రమేష్ పూజారి, కృష్ణమా చార్యుల ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించి అంకితభావంతో పని చేస్తామన్నారు. కొత్తగా డి డి ఎన్ పూజారులు డబ్బులు సాంక్షన్ అయ్యి డబ్బులు రాకపోవడం దానిపై సంఘం కృత నిశ్చయం తో ఉందని, వాటిని కూడా సాదించుకుందామన్నారు. ముఖ్యంగా డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడే ఈ పథకం అమలులో ఉండేదని, పూజారులకు జీతాలు ఇచ్చిన ఘనత రాజశేఖర్ రెడ్డిదని అన్నారు. మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత అమలులోకి రావడం సంతోషంగా ఉందన్నారు. పదివేల రూపాయలు ఇచ్చింది రేవంత్ రెడ్డి యొక్క ఘనతనే అని అన్నారు. పాత ప్రభుత్వంలో ఎనిమిది నెలల జీతం బాకీ ఉందని, పాత ప్రభుత్వం భాకి ఉన్న ఎనిమిది నెలల జీతం ఇచ్చి పూజారులకు కాంగ్రెస్ ప్రభుత్వంపూజారులకు పదివేల అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## సుందరం ఫౌండేషన్ ఫౌండర్ సంస్థ ద్వారా పేద కుటుంబానికి సాయం



**మంథని, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రం పరిధిలోని పాత ఎస్సీ కాలనీ లోని పేద కుటుంబానికి చెందిన ఆరెల్లి మల్లయ్య, వయసు దాదాపు 70 సంవత్సరాలు అనారోగ్యంతో ఇటీవల మరణించిన విషయం తెలిసిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి తమ ఫౌండేషన్ సభ్యుల ద్వారా 25 కేజీల బియ్యం వారి కుటుంబానికి అందజేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబెరర్స్ జంగపల్లి లక్ష్మన్, దాసరి రాంచందర్, చెన్నోజు చంద్రశేఖర్, కన్నూరి నగేష్, గెల్లు లింగయ్య, ఆరెల్లి పీరయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

### ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా వైస్ చైర్మన్ తూము రవీందర్

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని పలు గ్రామాల నుంచి లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి విజన్ కేర్ ఛార్టర్డ్ అధ్యక్షులు,లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ విజన్ కేర్ ఆక్టివిటీస్ డిస్ట్రిక్ట్ కమిటీ చైర్మన్ పూదరి దత్తాగౌడ్ (30 మందిని),క్లబ్ మెంబర్షిప్ చైర్మన్, బుద్ధర్తి సతీష్ కుమార్(04 మందిని), కోశాధికారి అబ్దుల్ వాసే (01 మందిని) ఆధ్వర్యంలో 35 మందిని ఉచిత కంటి శుక్ల%శీ% శస్త్ర చికిత్సల కోసం లయన్స్ రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్ కు శుక్రవారం తరలించడం అభినందనీయం అని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి వైస్ చైర్మన్ తూము రవీందర్ పేర్కొన్నారు. మారు మూల ప్రాంతాల బీద ప్రజలకు కంటి కి వెలుగు ప్రసాదించడం లో లయన్స్ క్లబ్ వారి సేవలు అసాధారణంగా పేర్కొన్నారు. వీరికి ఉచిత రవాణా భోజన వసతులు కల్పించారు.ఉచిత కంటి శస్త్ర చికిత్సలకు సహకరిస్తున్న లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 జి ఛార్టర్డ్ గవర్నర్, రేకుర్తి కంటి ఆసుపత్రి వైస్ చైర్మన్ సురేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.




# ప్రతిభ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఉపాధి అవకాశాలు





**మల్లాపూర్ మార్చి22( జనం సాక్షి )** మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలో ప్రతిమ ఫౌండేషన్ మరియు జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ సమన్వయంతో నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత వృత్తి విద్యా శిక్షణతో పాటు నైపుణ్యాలు పెంపొందించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఈ సదవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు అందరూ తప్పనిసరిగా సద్విని యోగం చేసుకోవాల్సిందిగా ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ పడకంటి వర్ధిని తెలియజేశారు ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కంప్యూ టర్ శిక్షణ వ్యక్తిత్వ వికాస తరగతులు టైలరింగ్ ఎంబ్రాయిడరీ ఎలక్ట్రికల్ లాంటి వాటిలో ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు ఇవ్వడం జరుగుతుందని వారు చిటాపూర్ లో తెలియజేసి కరపత్రికను ఆవిష్కరించారు శిక్షణ తీసుకో వడంలో ఆసక్తి ఉన్నవారు తమను సంప్రదించాలని 9492501465 తన చరవాణి నెంబర్ను తెలియజేశారు ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రాజు సత్యనారా యణ అంగన్వాడీ టీచర్లు స్నేహ లావణ్య స్వరూప శ్రీదేవి మహిళలు నిరుద్యోగులు పాల్గొన్నారు

# దుర్గాదేవి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన



**గోదావరిఖని, మార్చి 22, (జనంసాక్షి):**రామగుండం సింగరేణి ఏరియా సివిల్ డిపార్టమెంట్ సెక్టార్-2 న్యూ ఫిల్టర్డ్ వద్ద నూతనంగా నిర్మించిన దుర్గాదేవి ఆలయంలో శుక్రవారం దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్,చింతల లక్ష్మీ-శ్రీనివాస్, రాంబట్ల కార్తీకశర్మ హాజరయ్యారు.వారి చేతులుమీదుగా అమ్మవారి ప్రాణప్రతిష్టాపన చేశారు.ఈ సందర్భంగా జీఎం చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి కరుణ కటాక్షాలతో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, దుర్గ మాత కృపకటాక్షాలు అందరిమీద ఉండాలని తెలిపారు.విధి నిర్వహణలో ఉన్న కార్మికులకు ఎలాంటి ప్రమాదాలు, ఇబ్బందులకు గురికాకుండా అమ్మవారు కాపాడాలని వేడుకున్నారు.జీఎం చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో నాగేశ్వరారావు,హరిప్రసాద్, వసంతా కుమార్, యుగంధరరెడ్డి, పెద్దపెల్లి శ్రీనివాస్,మల్లయ్య, బాస్కర్, సమ్మయ్య, బుచ్చిరెడ్డి, సంపదకుమారి, సతీశ్, సుధాకర్, రాజలింగం, వంగవీరస్వామి, దాసరి శ్రీనివాస్, శివుడు, డిపార్ట్మెంట్ కార్మికులు, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేత్రదాత కుటుంబానికి అభినందన పత్రం




**గోదావరిఖని, మార్చి 22, (జనంసాక్షి)** :స్థానిక పరశురాంనగర్‌కు చెందిన గడ్డి రాజకొ మురయ్య అనే ప్రైవేట్ ఐటీఐ మాజీ డైరెక్టర్ ఇటీవల మృతి చెందగా, ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు మరో ఇద్దరికి చూపును ప్రసాదించడానికి నేత్రాలను దానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని నేత్రాదాత సంస్మరణ సభను సదాశయ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా నేత్రదాత రాజ కొమురయ్యకు ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం నేత్రదాత కుటుంబ సభ్యులకు అభినందన పత్రాన్ని కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ చేతుల మీదుగా సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి సిహెచ్.లింగమూర్తి, జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి రాజమౌళి, రాష్ట్ర ప్రతినిధులు కే.ఎస్.వాసు, సలహాదారులు దేవి లక్ష్మీనర్సయ్య, క్రాంతి అందజేశారు.ఈ సందర్భంగా నేత్రదాత కుటుంబాన్ని అభినందించారు.ప్రతి ఒక్కరూ అపోహలు,మూఢనమ్మకాలు వీడి నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత



**ముత్తారం( జనంసాక్షి )** ప్రభుత్వ అను మతులు లేకుండా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ రామగిరి మండలం బేగంపేట్, రత్నపూర్, నావబ్ పేట, పన్నూరు గ్రామాలకు ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని తహశీల్దార్ సుమన్ నమ్మతగిన సమాచారం అందడంతో శుక్రవారం రోజున రెవిన్యూ రికార్డ్ అసిస్టెంట్లు రాజయ్య, చంద్రమౌళి,తెల్లవారుజామున దాడులు నిర్వహించగా ముత్తారం మండలం పారుపల్లి గ్రామ శివారులో మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.మానేరు వాగు నుండి అక్రమ ఇసుక తరలిస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని తహశీల్దార్ సుమన్ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండారం సబ్ స్టేషన్ వద్ద గురువారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందడం జరిగిందని గోదావరిఖని టూ టౌన్ సీఐ రవీందర్, కమాన్ పూర్ ఎస్సై మామిడాల చంద్రశేఖర్ తెలిపారు. ప్రస్తుతం మృతదేహం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీ గదిలో ఉందని గుర్తుపట్టిన వారు గోదావరిఖని టూ టౌన్ సీఐ 87126 56520, కమాన్ పూర్ ఎస్సై 8712656523 నెంబర్లకు ఫోన్ చేయాలని కోరారు.

## మంథని నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు ఏసీ డిలక్స్ నడపాలి



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని నుండి శంషాబాద్ ఎయిర్పోర్టుకు ఏసీ డిలక్స్ బస్సు నడిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ శుక్రవారం మంథని డిపో మేనేజర్ కు వినతిపత్రం సమర్పించారు. మంథని నుండి దిల్సుఖ్ నగర్ కు వేసిన బస్సుకు మీరు ఆశించిన కలెక్షన్ రాక పోవచ్చు కాని అదే బస్సును శంశాబాద్ ఎయిర్పోర్టు కు వేసినట్లైతే అటు ప్యాసింజర్లు, ఇటు డిపోకు కూడా ఎంతో ప్రయోజనము చేకూరుతుందని పేర్కొన్నారు. శంషాబాద్ ఎయిర్పోర్టుకు అద్దె వాహనములలో ప్రయాణికులు పెద్ద ఎత్తున వెళ్తున్నారని.. మంథని నుండి దిల్సుఖ్ నగర్ బదులు మంథని నుండి శంషాబాద్ ఎయిర్పోర్టు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఆయన వెంట మాజీ సర్పంచ్లు డి. శ్రీనివాస్, నాగుల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు పార్వతి కిరణ్ తదితరులు ఉన్నారు.

# బేతిగల్ ప్రభుత్వ పాఠశాల

## విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ లు అందజేసిన

## నూజివీడు సీడ్ కంపెనీ



వీణవంక మార్చి 22 (జనం సాక్షి) వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నూజివీడు సీడ్స్ కంపనీ సౌజన్యంతో ఆర్గనైజర్ చొప్పరి తిరుపతి ఆధ్వర్యంలో 26 ల్యాప్ ట్యాప్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూజివీడు సీడ్ కంపనీ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చదువుకోడానికి అందివచ్చిన ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. నూజివీడు సీడ్ కంపనీ సహకారంతో బేతిగల్ ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన మౌళిక వసతులు సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సీడ్ కంపెనీ డీజీఎంలు శ్రీనివాసరావు. సంజయ్ కులకర్ణి. జగదీశ్ . జూనియర్ అసిస్టెంట్ మేనేజర్. దూడపాక రవి. సీడ్ ఆర్గనైజర్ చొప్పరి తిరుపతి. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు. దూడం రాజమల్లు. నాయకులు మాసాడి మాధవరావు. సంపత్ రావు. సారయ్య. తోపాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యుల సహకారంతోటే దేశానికే ఆదర్శంగా చొప్పదండి సొసైటీ



**చొప్పదండి, మార్చి 22 (జనం సాక్షి ):** చొప్పదండి ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘం సభ్యుల సహకా రంతోటే చొప్ప దండి సహకార సంఘం దేశానికి ఆదర్శంగా నిలిచిందని చొప్పదండి ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ వెల్మ మల్లారెడ్డి పేర్కొన్నారు .సహకార సంఘం ఆవరణలో శుక్రవారం నిర్వహించిన 73వ వార్షిక సర్వసభ్య సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు. 2022 -23 ఆర్థిక సంవత్సరంలో సంఘానికి 1,57,00,000 లక్షల నికర లాభం అర్జించిందని, ఇందుకు సహకరించిన రైతులకు సంఘ ఉద్యోగులకు పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ సంవత్సరం వచ్చిన లాభాల నుండి సంఘ సభ్యులకు 10% డివిడెంట్ చెల్లిస్తామని తెలిపారు. ప్రతి రైతు సంఘంలో ఎరువులు, పురుగు మందులు, పెట్రోల్ డీజిల్ కొనుగోలు చేసి సంఘ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం నిరుపేద విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు వేల చొప్పున 13 మందికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముద్ద మహేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు గుంటి మల్లయ్య, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు ఆనందరెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, రేవల్లి బాలయ్య, నాంపల్లి మల్లయ్య, లంబు రాజిరెడ్డి, సత్తు నర్సయ్య, దుర్గం పద్మ, బండారి కొమురయ్య ,కొన్న తిరుపతిరెడ్డి, మంగలారపు మల్లారెడ్డి, కార్యదర్శి కల్లెం తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఇప్పనపెల్లీ సాంబయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ లు మాదిగలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయి




**మంథని, (జనంసాక్షి) :** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మాదిగలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమౌళి, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు మంథని లక్ష్మణ్ తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మాదిగలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని, పార్లమెంట్ ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ అమలు చేసి సీట్లు కేటాయించాలని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మాదిగలను చిన్నచూపు చూడడం సరికాదని పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ ఎన్నికలలో సీట్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిత్వంపై కాంగ్రెస్ పార్టీ పునరాలోచన చేయాలని పేర్కొన్నారు. మీ ప్రభుత్వ ఏర్పాటులో, తెలంగాణ రాష్ట్ర పోరాటంలో మాదిగల కీలకపాత్ర పోషించిన విషయం మర్చిపోవద్దని పేర్కొన్నారు. మాదిగలను విస్మరిస్తే తిరుగుబాటు తప్పదని అన్నారు. రాష్ట్రంలో 80 లక్షలు, పెద్దపల్లి పార్లమెంట్ పరిదిలో నాలుగు లక్షల మంది మాదిగలున్నారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలు కాంగ్రెస్ కు అండగా నిలిచి గెలుపులో కీలక పాత్ర పోషించిన మాదిగలను విస్మరిస్తే తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. మాదిగలకు టికెట్ ఇవ్వకుంటే త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మంథని మండల అధ్యక్షుడు కర్ణ కృష్ణ , మాదిగ జేఏసీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు అక్కపాక సంపత్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మంథని సంపత్, చెన్నూరి అఖిల్, బూడిద హరీష్, రుద్రారపు శివ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలి



**మంథని, (జనంసాక్షి ) :** మార్కెట్ రోడ్లపై సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా వ్యాపారస్తులు వారి వారి దుకాణాల లోపలనే సామాన్లు ఉంచుకొని వ్యాపారాలు నిర్వహించుకోవాలని మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమ సురేష్ రెడ్డి సూచించారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని కూరగాయల మార్కెట్ ను మున్సిపల్ చైర్మన్ పలువురు పాలకవర్గ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులు, కూరగాయలు అమ్మే నిర్వాహకులు వారి సమస్యలను మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఉదయం హోల్ సేల్ నిర్వహిస్తున్న కొంతమంది పెద్ద వ్యాపారులు తిరిగి సాయంత్రం వరకు కూరగాయలను దుకాణాలు నిర్వహించడంతో చిన్న వ్యాపారస్తులకు ఇబ్బంది కలుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నాన్ వెజ్ మార్కెట్లో సైతం వీధి దీపాలను ఏర్పాటు చేయాలని దుకాణాలు నిర్వహిస్తున్న నిర్వాహకులు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన మున్సిపల్ చైర్మన్ హోల్సేల్ నిర్వాహకుల ను పిలిచి మాట్లాడుతానని హామీ ఇచ్చారు. అదే విధంగా నాన్ వెజ్ మార్కెట్లో లైటింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్లు వీకే రవి, లింగయ్య, వేముల లక్ష్మి, గుండా విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఇనుముల అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు



**ముస్తాబాద్ మార్చి 22 ( జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో శాలి వాహన చక్రవర్తి జయంతి ఉత్సవాలు అంగరంగ వైబవంగా నిర్వహించడం జరిగి ంది. ఈ సందర్భంగా కుమ ్మరి సంఘం నాయకులు ఎదునూరి గోపికృష్ణ మాట్లాడుతూ తెలుగు చక్రవర్తిగా గౌతమి పుత్ర శాతకర్ణి గా ప్రసిద్ధిచెందాడు. నవశక సృష్టికర్త ప్రథమ ఆంధ్ర మహాపాలకుడు ఈయన శేషుని అనుగ్రహం తో అయోధ్య లో కుమ్మరి ఇంట్లో జన్మించాడు. ఈయన శాలివాహన కుటుంబం లో జన్మించడం వారి అదృష్టంగా భావించారు. 1076 జీవో ను అమలు చేయాలనీ కోరారు. శాలివాహన చక్ర శాలివాహన జయంతి, వర్ధంతి లను ప్రభుత్వం జర్పించ ాలనికోరారు .కుమ్మర్లకొ రకైప్రభుత్వంచే యూతనివ్వల న్నారు. అలాగే చట్టసభల్లో వారికీ ప్రాతినిత్యం కల్పించాలన్నారు. అలాగే కుమ్మర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ లేని యెడల కుమ్మర్లంతా రాష్ట్రమంతా ఉద్యమం చేస్తామని ప్రభుత్వానికి హేచ్చరించారు. ఈ కార్యక్రమం లో కుమ్మరి సంఘం అధ్యక్షులు ఎదునూరి అంజయ్య. ఐలాపురం సంజీవ్ శ్రీకాంత్. ఏదునూరి భాను. సంఘ సభ్యులు మరియు యువజన సభ్యులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన కాంగ్రేస్ నాయకులు



**ముత్తారం జనం సాక్షి/**ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కేతిరి రాజేశ్వరి సదయ్య కుమారుడి అంజి -నాగ శృతి ల వివాహా కార్యక్రమం ముత్తారం మండల కేంద్రం లోని శ్రీ వెంకట లక్ష్మి గార్డెన్ ఫంక్షన్లో నిర్వహి ంచారు. ఈ వివాహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ హాజరై నూతన వధూవ రులను శుక్రవారంరోజున ఆశీర్వది ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్స్ నాంశని సదయ్య. ఆకోజ్ అశోక్ బైరి రాజు. యూత్ కాంగ్రెస్ నాయకులు కొలిపాక పవన్ బైరి తోపాటు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి శ్రీధర్ బాబు పరామర్శలు



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలములోని గుండారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ముదాం కొమురయ్య తండ్రి ముదాం లక్ష్మయ్య, పెరపల్లి గ్రామ అధ్యక్షుడు బోగోంని సది నానమ్మ తో పాటు జంగిలి కొమురయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం రాత్రి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిని కలిసిన మున్నూరు కాపు నాయకులు

**బిచ్కుంద మార్చి (జనంసాక్షి)**జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తెలంగాణ ఉద్యమకారుడు మున్నూరుకాపు ముద్దు బిడ్డ గాలి అనిల్ కుమార్ ని శుక్రవారం నాడు మున్నూరు కాపు నాయకులు మర్యాదపూర్వకంగా కామారెడ్డి లో కలిసి సన్మానం చేసినట్లు ఆ సంఘం నాయకులు అన్నారు. చర్చించారు. అధ్యక్షుడు సంఘం నాయకులు ఉన్నారు.